

శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ – సేవతో కైవల్యం మాసపత్రిక


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్
ఎడిటర్: గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

నేపథ్యం: నిత్య సత్యులు

సంపుటి: 02 సంచిక : 11
18-May-2019


శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ – సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యము గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి వాచా బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

**గమనిక** : ఎవరైనా ఈ e-magazine లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

**శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం**

http://saimastersevatrust.org/Speeches/SIR_Personal_Experiences.mp3
సమాధి అనంతరం కూడా శ్రీ వెంకయ్య స్వామి మీద నమ్మకంతో వస్తే స్వామి ఎలా రక్షిస్తాడు అనేవి వివరిస్తూ శ్రీ సార్ speech

http://saimastersevatrust.org/Speeches/SIR_Experiences_with_Master.mp3
శ్రీ భరద్వాజ మాస్టర్ తో శ్రీ సార్ కు కలిగిన అనుభవాలు ఈ సత్సంగం లో వివరిస్తున్నారు.

**యత్సత్వేన జగత్సత్యం యత్రకాశేన భాతియత్ | యదానందేన నందంతి తస్మై శ్రీ గురవే నమః ||**

## నిత్యసత్యులు


శ్రీ సార్ భౌతికంగా ఉన్నప్పుడు ఎన్నో దివ్య లీలలు చేసారు. సార్ సమాధి చెందిన తర్వాత కూడా భక్తులు తమకు జరిగిన సార్ యొక్క అనుభవాలు చెపుతున్నారు. అందువలన ఆ దివ్య లీలలను అందరితో పంచుకోవాలని ఈ సంచికలో పొందుపరుస్తున్నాము.

కిశోర్ శ్రీపాద శ్రీ వల్లభ స్వామి వారి కురువపురం వెళ్ళినప్పుడు కృష్ణా నది ఒడ్డున ఒక రాయి దగ్గర క్రింద పడ్డాడు. ప్రక్కటెముకలు దగ్గర నొప్పి ఉండేది. స్వామి విభూతి వ్రాసినా నొప్పి తగ్గలేదు. బ్రహ్మం గారి మఠం దగ్గర సార్ కి చెపితే విభూతి రాయమన్నారు. సార్ చెప్పినట్లు విభూతి రాసిన రెండు రోజులకు నొప్పి తగ్గిపోయింది.

కల్వాకంలో వేణుగోపాల్ గారితో పాటు రంగబాబు గారు కలిసి ఉద్యోగం చేస్తున్నారు. ఒకసారి రంగబాబు గారు గొలగమూడికి వచ్చి సార్ సత్సంగంలో కూర్చున్నారు. సార్ ఉదయం సత్సంగంలో "కొందరు ఉంటారు వాళ్లకి ప్రొద్దున్నే నిద్ర లేవగానే న్యూస్ పేపర్ చదవకపోతే మనస్సు పని చేయదు. ఏముంది ఆ పేపర్లో? ఆ వార్తలు చదవకపోతే జీవితం నడవదా?" అని చెప్పారు. ఆ మాటలు విని రంగబాబు గారికి సార్ తన గురించే చెపుతున్నారా అని అనిపించింది. తర్వాత నుండి రంగబాబు గారికి ప్రొద్దున్నే పేపర్ చదివే అలవాటు పోయింది.

వేణుగోపాల్ గారి ఇద్దరు సహోద్యోగులు గణూరావు, ఇంకొక ఆయన గొలగమూడి వచ్చి శ్రీ వెంకయ్య స్వామి దర్శనం చేసుకుని సార్ దగ్గరకు వచ్చారు. సార్ వాళ్ళని ఎన్ని ప్రదక్షిణలు చేసారు అని అడిగితే వాళ్ళు 'మందిరం చుట్టూ మూడు ప్రదక్షిణలు, ధుని చుట్టూ 108 ప్రదక్షిణలు చేసాము, సార్!' అని చెప్పారు. సార్ వెంబడే గట్టిగా "ధునికి కాదు 108 ప్రదక్షిణలు. సమాధి మందిరం చుట్టూ 108 ప్రదక్షిణలు చేసి ఇంటికి వెళ్ళండి" అన్నారు. గణూరావు గారికి హార్ట్ ప్రాబ్లం. అందువలన ఆయన తటాపటాయిస్తుంటే సార్ '108 ప్రదక్షిణలు చేస్తే ఏమీ అవదు అంతకు కావాలంటే ఒకరోజు సెలవు పెట్టు, ప్రదక్షిణలు చేసిన తర్వాత మాత్రమే గొలగమూడి నుండి కదలాలి" అని చెప్పారు. సార్ ఇంత చెపుతున్నారని వాళ్ళు 'అలాగే సార్! ప్రదక్షిణలు చేసే బయలు దేరతాము' అని చెప్పి 3-4 గంటల్లో ప్రదక్షిణలు చేసి కల్వాకం వెళ్లారు. చిత్రమేమంటే గనూరావు గారికి స్వామి దగ్గర రాక ముందు రెండు మూడు సార్లు హార్ట్ ఎటాక్ లాగా వచ్చింది. కానీ స్వామి దగ్గర నుండి వెళ్ళిన తర్వాత ఏనాడూ ఆయనకు పెద్ద ఇబ్బంది కలగలేదు. అయనతో పాటు వచ్చిన ఇంకొక సహోద్యోగికి ప్రక్కన మనిషి తోడు లేకపోతే భయంతో ఎక్కడికీ వెళ్ళలేరు. అలాంటిది స్వామి దర్శనం, ప్రదక్షిణలు చేసుకుని వెళ్ళిన తర్వాత ఆయనకు భయం పోయింది. ఎక్కడికీ వెళ్ళాలన్న ప్రక్కన మనిషి తోడు లేకుండా వెళ్ళగలుగుతున్నారు. స్వామి దర్శన, సేవల మహాత్మ్యం ఎంతని చెప్పగలము!


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

### చచ్చిపోయిన వారిని బ్రతికించిన శ్రీ సుబ్బరామయ్య సార్

వేణుగోపాల్ గారు గుజరాత్ లో పనిచేస్తున్నప్పుడు వాళ్ళ నాన్నగారికి అనారోగ్యమై చివరి స్థితిలో ఉన్నారు. ఇంట్లో వారు జనవరి 12 వ తారీఖున ఫోన్ చేసి త్వరగా రమ్మని చెప్పారు. వేణు గోపాల్ గారు నెల్లూరు వచ్చి ఇంటికి వెళ్ళే ముందర స్వామి దర్శనం చేసుకుని వెళదామని సార్ దగ్గరకు వచ్చారు. సార్ కి ఏమీ చెప్పకుండానే సార్ వేణు గోపాల్ గారితో "మీ నాన్న బానే ఉన్నాడు. నువ్వు స్వామి దర్శనం చేసుకుని వెళ్ళు" అని చెప్పారు. అలానే వేణుగోపాల్ గారు ఇంటికి వెళ్లేసరికి వాళ్ళ నాన్నగారు అంగడిలో కూర్చుని పని చేసుకోవటం చూసి వేణుగోపాల్ గారు ఆశ్చర్య పోయారు. అప్పుడు వాళ్ళ నాన్న గారు ఇలా చెప్పారు: "యమభటులు తీసుకు వెళుతున్నారు. కొంతసేపటికి యమభటులు నన్ను వదిలేసారు. కళ్ళు తెరిచాను. ఇంట్లో వాళ్ళందరూ కనబడుతున్నారు". జరిగిన విషయమేమంటే వేణుగారి నాన్నగారికి జనవరి 12 వ తేదీన అదే సమయంలో ఊపిరి ఆగిపోయింది. అక్కడే ఉన్న వేణు గారి తమ్ముడు, నారాయణ ఆయన నోట్లో పాలు, తులసి తీర్థం ఇచ్చారు. కొంతసేపటికి ఎవరి ప్రమేయం లేకుండా వాళ్ళ నాన్నగారికి స్పృహ వచ్చింది. అంటే చనిపోయిన ఆయన తిరిగి బ్రతకటమే గాక పూర్తి ఆరోగ్యంగా ఉన్నారు. ఆయనకి కావలసిన పిండి పదార్థాలు చేసి పెడితే వాటిని హాయిగా ఆరగించారు. వారి ఊరి నుండి 3 రోజుల తర్వాత వేణు గోపాల్ గారు వాళ్ళ అత్తగారింటికి వెళ్లారు. తర్వాత 2 రోజులకు వాళ్ళ నాన్నగారు శరీరం వదిలి వేశారు. వేణుగోపాల్ గారు అంటుంటారు 'సార్ కి మా నాన్నకి బాగాలేదని తెలుసు, చనిపోయిన ఆయనను బ్రతికించారు, అంతేగాక మా నాన్న శరీరం వదిలే ముందర 4 రోజులు హాయిగా ఎలా ఉండగలిగారు ఇదంతా సార్ కృప మాత్రమే" అంటారు.

నా పేరు కానూరు గణపతి రావు (గణేష్) మాది బొబ్బిలి, విజయనగరం జిల్లా నాకు 1997 సంవత్సరం జూన్ నెలలో ఎడమ కాలు హిప్ దగ్గర bone ఆపరేషన్ జరిగినది అప్పటి నుండి 13 సంవత్సరములుగా కాలు fold చెయలేను ఒకరోజు మేము గొలగమూడి లో స్కూల్ పని జరుగుతుంది కట్టు పని జరుగుతున్నప్పుడు అనుకుంటాను సరిగా గుర్తులేదు ఒకరోజు శుక్రవారం అర్ధరాత్రి నాకు ఒక కల వచ్చింది అందులో నా కాళ్లను ఎవరో తెలియదు బలవంతంగా వంచి విరిచేస్తున్నారు ఆ బాధ భరించలేకున్నాను నేను అమ్మా అమ్మా అని అరుస్తున్నాను కానీ నా కేకలు ఎవరికి వినబడలేదు అప్పుడు అందరూ గాఢ నిద్రలో ఉన్నారు మరుసటి రోజు శనివారం సాయంత్రం స్వామి హారతి జరుగుతుంది ఆ సమయంలో ఎందుకో నాకు ఒకసారి మటం వేసుకోవాలని అనిపించింది అలాగే నేను ప్రయత్నం చేశాను ఆశ్చర్యం గత 13 సంవత్సరాలుగా రాని కాళ్లు మడం వేసుకోవడం ఎలాగో వచ్చిందో తెలియదు వెంటనే మడం వేసుకొని అలాగే 9 నిమిషలు కూర్చొని ఉన్నాను ఇదంతా ఆ స్వామి లీల అని అనుకున్నాను స్వామి+మాస్టారు =1. ఇద్దరూ ఒక్కటే. వెంటనే హారతి అవ్వగానే నేను అక్కడ ఉన్న వాళ్లందరికీ జరిగిన లీల విన్నవించుకున్నాను. ఆ స్వామి లీలలు చాలా చాలా ఉన్నాయి నాకు జీవితాన్ని ప్రసాదించిన ఆ స్వామికి నేను చాలా కృతజ్ఞుణ్ణి.

### శ్రీ సార్ కి అన్యత్వ భావన లేదు అందువలన భయం లేదు !

ఒకరోజు సార్ ఇంటి పెరట్లో నాగుపామును అక్కడ ఉన్న భక్తులకు చూపుతూ ఇక్కడ ఒకరు ఉన్నారు అంటూ పాముతో "నువ్విక్కడ ఉంటే భయ పడతారు" అని అనగానే ఆ పాము బయటకు వెళ్లి మాయమయిపోయింది.

వేణు సార్ ఇల్లు కట్టిన కొత్తలో దేవుని గదిలో కూర్చొని పుస్తకం చదువుకుంటున్నారు. సార్ ఉత్తరం ప్రక్క ఉన్న కిటికీ లోంచి చూస్తూ "ఎవరు వచ్చారు చూడు" అని అన్నారు. వేణు గారు చూస్తే దగ్గరలో నాగుపాము ఉంది. 'పాము సార్ ' అని అరిస్తే అది ఏమి చేయదని చెప్పారు. కొంతసేపటికి ఆ పాము బయటకు వచ్చి సార్ వాళ్ళ ఇంటి ముందర ఉన్న కస్తూరి చెట్టు మీదకి పాకి

